# సహజ వనరులు-వర్గీకరణ

1. ప్రాణం ఉన్న జీవులన్నీ తమ మనుగడ, ఆహారం, ప్రత్యుత్పత్తి కోసం దేని మీద ఆధారపడతాయి?

జ. పరిసరాల మీద

2. ప్రకృతిలో అధిక మొత్తంలో లభ్యమవుతూ, భవిష్యత్తులో వాడటానికి వీలైన నిల్వ పదార్థాలు?

జ. వనరులు

3. ప్రకృతిలో లభించే వనరులను ఏమంటారు?

జ. సహజ వనరులు

4. సహజ వనరులు ఎన్ని రకాలు? అవి ఏవి?

జ. 2. 1. పునరుద్ధరింపదగినవి 2. పునరుద్ధరించ లేనివి

5. మానవ సహాయం లేకుండా పునరుత్పత్తి, పునర్వ్యాప్తి, ద్వారా తిరిగి ఏర్పడే పదార్థాలు?

జ. పునరుద్ధరింపదగిన వనరులు

6. తిరిగి తయారు చేయలేని లేదా తయారు చేయడానికి ఎక్కువ కాలం అవసరమయ్యే వనరులు ?

జ. పునరుద్ధరింపలేని వనరులు

7. పెట్రోలియం, ఖనిజాలు, ముడి ఖనిజాలు ఎటువంటి వనరులు?

జ. పునరుద్ధరింపలేని వనరులు

8. పునరుద్ధరింపదగిన వనరులకు ఉదాహరణ?

జ. గాలి, నేల, నీరు

## పునరుద్ధరింపదగిన వనరులు

9. అన్ని జీవుల శరీరంలో అతిముఖ్యమైన పదార్థం?

జ. నీరు

10. మానవుని శరీరంలో నీటి శాతం?

జ. 70–75 శాతం

11. భూమ్మీద ఉన్న మొత్తం నీటిలో సముద్రాల్లో ఉన్నది?

జ. 97 శాతం

12. భూమి మీదున్న నీటిలో మానవాళికి ఉపయోగపడేది?

జ. 3 శాతం

13. మంచి నీటిలో అధిక శాతం ఏ ప్రాంతంలో ఉంటుంది?

జ. ధ్రువ ప్రాంతంలో (87 శాతం)

14. మొక్కలు, జంతువుల విస్తరణ భూమి మీద దొరికే ఏ వనరులపై ఆధారపడి ఉంటుంది?

జ. నీటి వనరులు

15. సముద్రం, నదులు, సరస్సుల నుంచి అధిక భాగం నీరు ఏ రూపంలో వాతావరణంలోకి చేరుతుంది?

జ. ఆవిరి రూపంలో

16. సముద్రం, భూమి, వాతావరణాల మధ్య జరిగే నీటి మార్పిడినేమంటారు?

జ. జలసంచలన వలయం లేదా హైడ్రలాజికల్ వలయం

17. ప్రపంచంలోని నీటి వలయానికి ఆటంకం ఏర్పడడానికి కారణం?

జ. అడవులను నిర్మూలించడం

18. నేల అడుగు పొరల్లో ఉన్న నీటిని ఏమంటారు?

జ. భూగర్భ జలం

19. బావిలోని నీటికి ఆధారమైన నేల అడుగు పొరల్లో ఉన్న నీటిని ఏమంటారు?

జ. భూగర్భ జలం

20. భూగర్భ జలపు పైస్థాయిని ఏమంటారు?

జ. నీటి మట్టం

21. భూగర్భజల మట్టాలు తగ్గడానికి కారణం?

జ. అనావృష్టి పరిస్థితులు, గొట్టపు బావులు

22. భూమిని చుట్టి ఉన్న వాయువుల మిశ్రమాన్ని ఏమంటారు?

జ. వాతావరణం

23. భూమి నుంచి ఎన్ని కిలో మీటర్ల పైన గాలి ఉండదు?

జ. 10,000 కి.మీ

24. వాతావరణంలోని నైట్రోజన్‌ను అమ్మోనియాగా మార్చే జీవులు?

జ. నాస్టాక్, రైజోబియం

25. మెరుపుల వల్ల వాతావరణంలోని స్వేచ్ఛాయుత నైట్రోజన్ దేనిగా మారుతుంది?

జ. నైట్రేట్లుగా

26. శ్వాసక్రియలో అంత్య పదార్థాలు?

జ. నీరు, కార్బన్ డయాక్సైడ్

27. మొక్కలు కిరణ జన్య సంయోగ క్రియలో ఏ వాయువును ఉపయోగించుకుంటాయి?

జ. కార్బన్ డయాక్సైడ్

28. మొక్కలు విడుదల చేసే వాయువు?

జ. ఆక్సిజన్

29. ఆక్సిజన్‌కు మరో రూపం?

జ. ఓజోన్

30. ఓజోన్ సంకేతం?

జ. $O_3$

31. భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తులో ఓజోన్ వాయువు ఉంది?

జ. 16–23 కి.మీ

32. జీవులకు హాని కలుగజేసే తక్కువ తరంగ దైర్ఘ్యం ఉన్న కిరణాలు?

జ. అతినీలలోహిత కిరణాలు

33. అతినీలలోహిత కిరణాలను శోషణము చేసుకునే శక్తి దేనికి ఉంది?

జ. ఓజోన్ పొరకు

34. గాలిలోని కర్బన పదార్థాలు ఏ రూపంలో ఉంటాయి?

జ. కార్బన్ డై ఆక్సైడ్

35. కిరణజన్య సంయోగక్రియలో కార్బన్ డయాక్సైడ్ దేనిగా మారుతుంది?

జ. గ్లూకోజ్

36. గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్‌కు కారణమైన వాయువు?

జ. కార్బన్ డై ఆక్సైడ్

37. సూర్యుని నుంచి వచ్చే పరారుణ కిరణాలను గ్రహించి భూమిని వేడిగా ఉంచేది?

జ. కార్బన్ డై ఆక్సైడ్

38. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలిలోని నీటి ఆవిరితో కలిసి వేటిగా మారుతుంది?

జ. సల్ఫ్యూరస్, సల్ఫ్యూరిక్ ఆమ్లం

39. రిఫ్రిజిరేటర్లు, విమానాల నుంచి గాలిలోకి విడుదలయ్యే వాయువులు?

జ. క్లోరోఫ్లోరో కార్బన్లు

40. ఓజోన్ పొరను నాశనం చేసే వాయువులు?

జ. క్లోరోఫ్లోరో కార్బన్లు

41. భూమి ఎప్పుడు ఏర్పడిందని శాస్త్రజ్ఞుల అంచనా?

జ. దాదాపు 4,600 మిలియన్ సంవత్సరాల క్రితం

42. భూమి ఏర్పడిన కొత్తలో వాతావరణంలో లేని వాయువు?

జ. ఆక్సిజన్

43. వాననీరు, భూమిలోని అనేక లవణాలు కలిసి సముద్రంలో కలిసే ప్రక్రియ?

జ. ప్రీబయటాకి సూప్

44. సముద్రంలో వివిధ రసాయనిక చర్యలకు కావాల్సిన శక్తి వేటి నుంచి లభ్యమవుతుంది?

జ. సూర్యుడు, మెరుపుల నుంచి

45. కొన్ని మిలియన్ల సంవత్సరాల క్రితం వాతావరణ పరిస్థితులను ప్రయోగశాలలో సృష్టించి జీవి పుట్టుకపై ప్రయోగాలు చేసిన శాస్త్రవేత్త?

జ. స్టాన్లి మిల్లర్

46. భూమిపై ఉద్భవించిన మొట్ట మొదటి ప్రాణి?

జ. సైనో బాక్టీరియా(నీటి ఆకుపచ్చ శైవలం)

47. భూమి పుట్టిన ఎన్ని సంవత్సరాల తర్వాత ప్రైమోర్టియల్ సూప్ నుంచి సాధారణ ప్రాణి ఏర్పడిందని శాస్త్రజ్ఞుల భావన?

జ. 1000 మిలియన్ సంవత్సరాలు

48. ఓ ఏడాది కాలంలో సముద్రంలో కలిసే ఘన పదార్థం?

జ. 3,300 మిలియన్ల టన్నులు

49. సముద్రపు నీటిలో లవణ శాతం?

జ. 3.5

50. సముద్రపు నీటిలో సోడియం క్లోరైడ్ శాతం?

జ. 2.8

51. సముద్రపు నీటిలోని కాల్షియం, సిలికా లవణాలను గ్రహించి వాడుకునే జీవులు?

జ. ప్రోటోజోవాలు, స్పాంజీలు

52. సముద్రపు నీటిలో ఎక్కువ మొత్తంలో ఉండే లవణాలు?

జ. మెగ్నిషియం, కాల్షియం, పొటాషియం, బ్రోమిన్

53. సముద్రపు నీటిలో ఉండే హైడ్రోజన్ ఐసోటోప్?

జ. డ్యుటీరియం

54. కేరళ సముద్ర తీరంలోని ఇసుకలో ఉన్న రేడియో ధార్మిక పదార్థం?

జ. థోరియం

55. సముద్రపు ఇసుక నుంచి శుద్ధి చేసిన 'సిలికా'ను ఏ పరిశ్రమలో వాడతారు?

జ. కంప్యూటర్

56. సముద్రపు కలుపు మొక్కల్ని ఏమంటారు?

జ. కెల్ప్

57. సముద్రపు కలుపు మొక్కలు నిక్షిప్తం చేసుకున్న మూలకం?

జ. అయోడిన్

58. మొలస్కా కర్పరాలను దేని తయారీలో వాడతారు?

జ. సున్నం

59. భూమిపై ఉపరితలాన్ని ఏమంటారు?

జ. మృత్తిక

60. మృత్తిక వేటి మిశ్రమం?

జ. హ్యూమస్ + లవణాలు

61. పెద్ద శిలలు వాతావరణ ఒత్తిడులకు లోనై చిన్న సూక్ష్మ రేణువులుగా మారి మృత్తిక ఏర్పడే ప్రక్రియ?

జ. విదరింగ్

62. మృతిక ఉపరితలం కొట్టుకు పోవడాన్ని ఏమంటారు?

జ. మృత్తిక క్రమ క్షయం

63. మృత్తిక క్రమ క్షయానికి కారణాలు?

జ. తుఫాను, మంచు, బలమైన గాలులు, వరదలు

64. మృత్తికా క్షమక్షయానికి మానవ ప్రభావ కారణాలు?

జ. వన నిర్మూలన, అధికంగా పశువులు మేయడం

65. కొన్ని గిరిజన తెగలు ఓ చోట చెట్లను నరికి వ్యవసాయం చేసి కొంత కాలం తర్వాత వేరే చోటుకు వెళ్లి వ్యవసాయం చేయడాన్ని ఏమంటారు?

జ. జూమ్ వ్యవసాయం

66. జూమ్ వ్యవసాయం వల్ల ప్రతి ఏడాది ఎంత భూమిని నష్టపోతున్నాం?

జ. 300 లక్షల ఎకరాలు

67. వాతావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను గ్రహించి గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్‌ను తగ్గించి పరిసరాలు, జీవకోటి మనుగడలో ప్రధాన పాత్ర వహించేవి?

జ. మొక్కలు

68. ఇప్పటి వరకు గుర్తించిన వృక్ష జాతులు?

జ. 4,00,000

69. వృక్ష, జంతు సముదాయాలు ఎటువంటి వనరులు?

జ. పునరుద్ధరించే వనరులు

70. అయోడిన్, అగార్-అగార్ వంటి పదార్థాలు లభించే మొక్కలు?

జ. శైవలాలు

71. ఆహారంగా ఉపయోగించే శైవలం?

జ. చైనా గడ్డి

72. పంది, గుర్రం, ఒంటెల కేశాలు వేటి తయారీలో ఉపయోగిస్తారు?

జ. బ్రష్‌లు

73. చేప నుంచి తీసే కాడ్ లివర్ ఆయిల్‌లో ఉండే విటమిను?

జ. ఏ నుంచి డి

74. ఒకే ప్రదేశంలో నివశించే జంతువులన్నింటినీ కలిపి ఏమంటారు?

జ. జంతు సముదాయం(fauna)

75. ప్రధాన ధాన్యాలు అని వేటినంటారు?

జ. వరి, గోధుమ, సజ్జ, రాగులు

76. చిరు ధాన్యాలు?

జ. సజ్జలు, రాగులు

77. పప్పు దినుసులు?

జ. పెసలు, మినుములు, కందులు

78. పప్పు దినుసుల్లో అధిక శాతం ఉండే పోషకాలు?

జ. ప్రొటీనులు

79. అత్యధిక ప్రొటీన్లు వేటిలో ఉంటాయి?

జ. సోయా చిక్కుడు

80. నూనెలను వెలికి తీశాక మిగిలిన పిప్పిని ఏమంటారు?

జ. ఆయిల్ కేక్

81. సుగంధ తైలాలు ఏ మొక్కల నుంచి తీస్తారు?

జ. మల్లె, గులాబి

82. చక్కెరలు వీటి నుంచి తయారు చేస్తారు?

జ. చెరకు, బీటు దుంప

83. సుగంధ ద్రవ్యాలకు ఉదాహరణ?

జ. మిరియాలు, యాలకులు, లవంగాలు

84. వేప నూనెను ఏ వ్యాధుల నివారణకు వాడతారు?

జ. అంటు వ్యాధులు

85. పీచు లభించే మొక్కలకు ఉదాహరణ?

జ. కొబ్బరి, తాటి, ఖర్జూరం

86. బొమ్మలు, వాణిజ్య, సంగీత పరికరాలు ఏ మొక్కల నుంచి తయారు చేస్తారు?

జ. ఎర్ర చందనం

87. వన్య ప్రాణులంటే?

జ. ప్రకృతిలో సహజ పరిస్థితుల్లో నివసించే జంతు, వృక్షాలు

88. క్యాన్సర్ వ్యాధి చికిత్సకు ఉపయోగించే ఔషధం?

జ. టాక్సాల్

SAKSHI